నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రాజ్ భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 374 | పేజీలు: 4 | వెల: 4/- | మంగళవారం ● 30, జులై 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

బిజెపి చక్రవ్యూహంలో ప్రజలు విలవిల



- భయం గుప్పిట్లో అన్ని రంగాల ప్రజలు
- అగ్నివీర్‌లను మోసం చేస్తోన్న ప్రబుత్వం
- ఓ ఇద్దరి ప్రయోజనం కోసం పనిచేస్తున్న మోడీ
- బడ్జెట్ ప్రసంగంలో రాహుల్ ఘాటు విమర్శలు
- తిప్పికొట్టిన ఎంపిలు, మంత్రులు

న్యూఢిల్లీ,జూలై29(నమస్తే ఉదయం):

లోక్‌సభ బడ్జెట్ సమావేశాలు వాడీవేడీగా కొనసాగుతున్నాయి. బడ్జెట్ పై ప్రసంగం వేళ విపక్షనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలతో తీవ్ర దుమారం చెలరేగింది. ఇద్దరు ప్రముఖ పారిశ్రామికవేత్తలు దేశంలోని మౌలిక సదుపాయాలను నియంత్రిస్తున్నారని రాహుల్ వ్యాఖ్యానించడం ఇందుకు కారణమయ్యింది. వ్యాపారవేత్తల పేర్లను ప్రస్తావించడంపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అధికార, విపక్ష సభ్యుల వాదనలతో సభలో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో జోక్యం చేసుకున్న పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్‌రిజిజు.. రాహుల్‌కు సభానియమాలు తెలియవంటూ విమర్శించారు. అందుకు బదులిచ్చిన రాహుల్.. అధికార పక్ష నేతల వ్యవహారశైలికి అనుగుణంగా స్పందిస్తామన్నారు. గుత్తాధిపత్యాన్ని మరింత బలోపేతం చేయడమే బడ్జెట్ ముఖ్య ఉద్దేశమని రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశంలో భయానక వాతావరణం నెలకొందన్నారు. చక్రవ్యూహం ద్వారా ఈ భయం వ్యాపిస్తోందన్న రాహుల్.. భాజపా ఎంపీలతో సహా రైతులు, కార్మికులు, ప్రతి ఒక్కరూ అందులో చిక్కుకుంటున్నారని అన్నారు. అగ్నివీర్‌లను కేంద్రం మోసం చేస్తోందన్న రాహుల్.. వీరి పింఛను కోసం బడ్జెట్ లో రూపాయి కూడా కేటాయించలేదన్నారు. పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని రైతులు ఆందోళన చేసినప్పటికీ.. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభించలేదన్నారు. వేల సంవత్సరాల క్రితం హరియాణాలోని కురుక్షేత్రలో అభిమన్యుడిని చక్రవ్యూహంలో బంధించి హత మార్చారు. చక్రవ్యూహంలో హింస, భయం ఉంటాయి. అభిమన్యుడు అందులో చిక్కుకొని బలైపోయాడు అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ప్రభుత్వం చక్రవ్యూహాన్ని నిర్మిస్తే.. కుల గణన చేపట్టి దాన్ని విచ్ఛిన్నం చేస్తామని ఉద్ఘాటించారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తారాస్థాయిలో విరుచుకుపడ్డారు. 2024 బడ్జెట్ మధ్య తరగతి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం మధ్యతరగతికి ద్రోహం చేసింది. ఇండెక్సేషన్ ప్రయోజనాలను తొలగించి, మధ్యతరగతి ప్రజలను వెన్నుపోటు పొడిచిందని వ్యాఖ్యానించారు. బీజేపీ ప్రభుత్వం ఆధునిక చక్రవ్యూహాన్ని నిర్మించిందని.. అందులో రైతులు, విద్యార్థులు, మధ్యతరగతి వారు, సమాజంలోని ఇతర వర్గాలు చిక్కుకొని ఉన్నారన్నారు. దీర్ఘకాలిక లాభాలపై మిగతా.. 2లో

ఢిల్లీ కోచింగ్ సెంటర్ ఘటన

- రాజ్యసభలో ఛైర్మన్ ధన్‌కడ్ ఆవేదన
- అన్నిపక్షాలతో చర్చిస్తామని వెల్లడి

న్యూఢిల్లీ,జూలై 29(నమస్తే ఉదయం):

దిల్లీలోని ఓ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌లో శనివారం జరిగిన దుర్ఘటనపై రాజ్యసభలో స్వల్ప సమయం మిగతా.. 2లో

రెండో విడత రుణమాఫీ నిధుల జమ నేడే

రూ.1.50లక్షల వరకు ఉన్న అప్పులకు విముక్తి

శాసనసభ ప్రాంగణంలో ప్రారంభించనున్న సీఎం రేవంత్



- దాదాపు ఏడు లక్షల మంది లబ్ధిదారులకు 7వేల కోట్లు విడుదల!
- ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ
- ఆగస్ట్ పదిహేనులోగా 2లక్షల మాఫీ
- సిఎం రేవంత్ ప్రకటనతో పక్కాగా కార్యాచరణ

హైదరాబాద్,జూలై29(నమస్తే ఉదయం):

ఆగస్టులో రుణమాఫీ పక్రియ పూర్తి చేసి మాట నిలబెట్టుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన మేరకు కార్యాచరణ సాగుతోంది. రూ.1.50 లక్షల్లోపు పంటరుణం ఉన్న ప్రతి రైతుకు రెండో విడతగా జులై 31 కంటే ముందే మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.6,093 కోట్లు జమ చేశాం. వచ్చే నెల 2 నుంచి 14వ తేదీ వరకు విదేశీ పర్యటనకు వెళ్తున్నాను. తిరిగివచ్చిన వెంటనే రూ.2 లక్షల్లోపు ఉన్న రైతుల రుణాల మొత్తాన్ని మాఫీ చేస్తాం. రైతుల రుణం తీర్చుకుని వారికి కృతజ్ఞత తెలియజేస్తాం అని ప్రకటించారు. దీంతో ఈ నెలాఖరుకు లక్షన్నర లోపు రుణాలు మాఫీ కానున్నాయి. తెలంగాణ రైతులు ఎంతగానో ఎదురు చూసిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది. మొదటి విడతగా లక్ష మేరకు రుణాలు మాఫీ చేయాలని సర్కార్ నిర్ణయం తీసుకుని.. దాన్ని అమలు చేసింది. అలాగే జూలై నెలాఖరు వరకు లక్షన్నర.. ఆగష్టు 15 నాటికిమొత్తం రెండు లక్షల రుణాబకాయిలను రైతుల తరఫున ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించేలా ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 18న సాయంత్రం ముఖ్యమంత్రి రుణమాఫీని విడుదలచేశారు. లక్ష వరకు రుణాలు మాఫీ చేసినట్లు ప్రకటించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. అందులో ముఖ్యమైనది రైతురుణమాఫీ. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రైతాంగానికి రెండులక్షణ రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో రేవంత్ హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హాయంలో చేయలేనిది తాము చేసి చూపిస్తామని చెప్పడమే కాదు.. చేసి చూపించారు సీఎం రేవంత్. ఇప్పటికే లక్ష రుణాలు మాఫీ చేసిన కాంగ్రెస్... రెండో విడత రుణమాఫీకి రంగం సిద్ధం చేసింది. మంగళవారం రెండో విడత రైతు రుణమాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. లక్షన్నరలోపు ఆరు లక్షల మంది రైతులకు రుణాలను మాఫీ చేయనున్నారు. మిగతా.. 2లో

విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంలో కుంభకోణం

- ఝార్ఖండ్‌లో 18% తక్కువకే బీహెచ్ఈఎల్ టెండర్
- విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాట్లలో అవినీతి
- విద్యుత్ విచారణ కమిషన్ ఏర్పాటుతో ముచ్చెమటలు
- కమిషన్ రద్దు చేయాలని కేసీఆర్ ఎందుకు కోర్టుకు వెళ్లారు..?
- కమిషన్ విచారణకు కొనసాగించాలనే సుప్రీంకోర్టు చెప్పింది..
- విద్యుత్ సివిల్ పనులన్నీ అనుయాయులకు కేటాయింపు
- అసెంబ్లీలో గత ప్రభుత్వ విధానాలపై సీఎం రేవంత్ విమర్శలు

హైదరాబాద్,జూలై29 (నమస్తే ఉదయం):

విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాటు తదితర విషయాల్లో అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. గత ప్రభుత్వ మిగతా.. 2లో

ఆగస్ట్ 2న పదోన్నతి ఉపాధ్యాయులతో సీఎం భేటీ

- ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ శాంతికుమారి సమీక్ష

హైదరాబాద్,జూలై29 (నమస్తే ఉదయం):

రాష్ట్రంలో ఇటీవల పదోన్నతి పొందిన 30వేల మంది ఉపాధ్యాయులతో సీఎం రేవంత్‌రెడ్డి ఆగస్టు 2న సమావేశం కానున్నారు. ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్న సమావేశం ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం సంబంధిత ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ జితేందర్, ఆయాశాఖల కార్యదర్శులు శ్రీధర్, బుర్ర వెంకటేశం, హరిచందన, హైదరాబాద్ సీపీ శ్రీనివాస్‌రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంత పెద్దసంఖ్యలో రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్లు తెలిపారు. ఈ పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులందరితో సీఎం నేరుగా మాట్లాడేందుకు ఆగస్టు 2న సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎల్బీ స్టేడియంలో దాదాపు రైన్ ప్రూఫ్ టెంట్స్ వేయించాలని సూచించారు.

వాణిజ్య పన్నుల స్కామ్ సీఐడీ చేతికి..

తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్‌లో భారీ కుంభకోణం

- జిఎస్టీ చెల్లింపుల్లో అక్రమాల గుర్తింపు
- సీసీఎస్ నుంచి బదలాయించిన ప్రభుత్వం
- మరింత లోతుగా దర్యాప్తునకు ఆదేశం..
- రూ.వేల కోట్లలో స్కామ్ జరిగిందని నిర్ధారణ
- ఇప్పటికి తేలింది రూ.1,400 కోట్లు..
- సోమేశ్‌కుమార్ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

హైదరాబాద్,జూలై29(నమస్తే ఉదయం):

రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలోని వస్తు సేవల పన్ను(జీఎస్టీ) కుంభకోణం కేసును ప్రభుత్వం సెంట్రల్ క్రైమ్ స్టేషన్(సీసీఎస) నుంచి నేర పరిశోధన విభాగం(సీఐడీ)కు బదలాయించింది. ఈ స్కామ్‌లో మరింత లోతుగా దర్యాప్తు చేయాలని ఆదేశించింది. తెలంగాణతో మిగతా.. 2లో

డిజిటల్ కరెన్సీ పైలట్ టెస్టింగ్

- డిజిటల్ ఎకానమీ 20 శాతానికి చేరుతుంది
- ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్

ముంబై,జూలై29(నమస్తే ఉదయం):

ప్రముఖ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ వినియోగదారులకు రిటైల్ చెల్లింపుల అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చిందని ఆర్‌బిఐ పేర్కొంది.

ఇది లావాదేవీలను వేగంగా, మరింత సౌకర్యవంతంగా చేసిందని వెల్లడించింది. ఈ క్రమంలో సెంట్రల్ బ్యాంక్ మిగతా.. 2లో

మా సమస్యలను మేమే పరిష్కరించుకుంటాం...

- మూడో దేశం ప్రమేయం కోరుకోవడం లేదు
- జపాన్ పర్యటనలో విదేశాంగ మంత్రి జైశంకర్

టోక్యో,జూలై29(నమస్తే ఉదయం):

భారత్-చైనా మధ్య సంబంధాలు మెరుగ్గా లేవని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. అయితే, ఈ సమస్యను తామే పరిష్కరించుకోగలమని, ఇందులో మూడో దేశం ప్రమేయం అక్కర్లేదని వెల్లడించారు. క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల స్థాయి సదస్సు నిమిత్తం జపాన్ పర్యటనలో ఉన్న ఆయన.. టోక్యోలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా చైనాతో సరిహద్దు వివాదం అంశాన్ని ప్రస్తావించారు. అవును మాకు సమస్య ఉంది. ఇది మా దేశాల మధ్య వివాదం. దీన్ని చర్చించుకుని పరిష్కారం కనుగొనడం మా ఇద్దరి బాధ్యత. భారత్, చైనా రెండు పెద్ద దేశాలు. మా మధ్య సంబంధాలు.. ప్రపంచంలోని ఇతర ప్రాంతాలపై ఏదో ఒక రకంగా ప్రభావం చూపుతాయి. అందువల్ల ఇతర మిగతా.. 2లో

శాంతిభద్రతలు దారుణం

- పట్టపగలే హత్యలు జరుగుతున్నా పట్టింపేది
- అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్

హైదరాబాద్,జూలై29(నమస్తే ఉదయం):

తెలంగాణ అసెంబ్లీలో ఏఐఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాదులో అన్ని పోలీస్ స్టేషనులకు లంచాలు, మామూళ్లు వెళ్తున్నాయని అక్బరుద్దీన్ ఆరోపించారు. ఈ విషయం చెప్పడానికి తాను ఎవరికీ భయపడనని, నిజాలు నిర్భయంగా మాట్లాడుతానంటూ అసెంబ్లీలో చర్చలో భాగంగా ఇలా వ్యాఖ్యానించారు. తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ చర్చలో భాగంగా సోమవారం అక్బరుద్దీన్ మిగతా.. 2లో

లోక్‌సభలో విప్‌గా కొండా విశ్వేశ్వర్ రెడ్డి

న్యూఢిల్లీ,జూలై29(నమస్తే ఉదయం):

లోక్‌సభలో తమ పార్టీ తరఫున చీఫ్ విప్, విప్‌లను భాజపా నియమించింది. చీఫ్ విప్, 16మంది విప్‌లను నియమించినట్లు భాజపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. చీఫ్ విప్‌గా డా.సంజయ్ జైశ్వాల్‌ను నియమించగా.. విప్‌లుగా తెలంగాణకు చెందిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో పాటు పలువురిని నియమించింది. విప్‌లుగా నియమితులైన వారిలో భాజపా ఎంపీలు దిలీప్ సైకియా, గోపాల్‌జీ ఠాకూర్, సంతోష్ పాండే, కమల్‌జీత్ షెరావత్, ధావల్ లక్ష్మణ్‌భాయి పటేల్, దేవుసిన్హ్ చౌహాన్, జుగల్ కిశోర్ శర్మ, కోట శ్రీనివాస్ పుజారి, సుధీర్ గుప్తా, స్మిత ఉదయ్ వాఘ్, అనంత నాయక్, దామోదర్ అగర్వాల్, సతీశ్ కుమార్ గౌతమ్, శశాంక్ మణి, ఖగెన్ మర్ము నియమిస్తున్నట్లు భాజపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయం కార్యదర్శి డా.శివ్ శక్తినాథ్ బక్షి ఓ ప్రకటన విడుదల చేశారు.

ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా అబద్ధాల ప్రకటనలు

- సభాహక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తాం
- సిఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,జూలై29(నమస్తే ఉదయం):

పాలకపక్షం ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా ముఖ్యమంత్రి సత్య దూరమైన అంశాలను లేవనెత్తుతూ సభను పక్క దారి పట్టిస్తున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో హరీశ్‌రావు చిట్ చాట్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం ఇస్తామని అన్నారు. సభా నాయకుడు ఆదర్శంగా ఉండాల్సింది పోయి సభలో అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. గత సమావేశాల్లో మేడిగడ్డ దగ్గర కాళేశ్వరం ప్రాజెక్టు సాధ్యం కాదని రిటైర్డ్ ఇంజినీర్లు నివేదిక ఇచ్చినా మాజీ సీఎం కేసీఆర్ పట్టించుకోలేదని అబద్ధమాడారని ధ్వజమెత్తారు. రిటైర్డ్ ఇంజినీర్ల వాదన వేరే లాగా ఉంటే సీఎం మరోలా చెప్పి సభను తప్పుదోవ పట్టించారని ఆక్షేపించారు. నిన్నటి సమావేశంలో విద్యుత్ మీటర్లపై కూడా మిగతా.. 2లో



బిజెపి చక్రవ్యూహంలో ప్రజలు విలవిల

(మొదటిపేజీ తరువాత)

పన్ను విధించడంతో.. మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని అన్ని వర్గాలను బీజేపీ భయపెడుతోందని ఆరోపించారు. కేంద్రమంత్రులతో పాటు నేతలు సైతం భయపెడుతున్నారని.. దేశవ్యాప్తంగా భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయని ధ్వజమెత్తారు. ట్యాక్స్ టెర్రరిజంతో వ్యవస్థ ఆగమవుతోందని అన్నారు. పలు రకాల ట్యాక్సుల పేర్లతో ప్రజలను దోచుకుంటోందని ఆరోపించారు. పద్మవ్యూహం కమలం ఆకారంలో ఉంటుందని.. బీజేపీ గుర్తుని ఉద్దేశిస్తూ రాహుల్ వ్యాఖ్యానించారు. పద్మవ్యూహం లాంటి కమలం పార్టీ దేశంలో అధికారంలో ఉందని, అందుకే రైతులు భయపడుతున్నారని అన్నారు. మహాభారతంలో పద్మవ్యూహాన్ని ఆరుగురు నియంత్రిస్తే.. ఇప్పుడు మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, అజిత్ దోవల్, అంబానీ, అదాని లాంటి వారు కంట్రోల్ చేస్తున్నారని నిప్పులు చెరిగారు.

కేంద్రంలోని ప్రభుత్వం అదానీ, అంబానీల కోసమే ఉందంటూ రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఒక్క నిరుద్యోగికి కూడా ఉద్యోగం ఇవ్వలేని పరిస్థితి ఉందని చెప్పారు. ఒకవైపు పేపర్ లీక్, మరోవైపు నిరుద్యోగ చక్రబంధంలో దేశం ఉందని.. ఇంటర్న్‌షిప్ వల్ల యువతకు ఒరిగేదేమీ లేదని పేర్కొన్నారు. కాళ్లు విరగ్గొట్టి.. మీద బ్లాంకెట్ వేసినట్లు ఉందంటూ తూర్పారపట్టారు. అగ్నివీర్‌ల పెన్షన్‌కు బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, మధ్యతరగతిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం మద్దతు ధర ఇవ్వాలని రైతులు చాలాకాలం నుంచి అడుగుతున్నారని.. కానీ బ్జడెట్‌లో దాని ప్రస్తావనే లేదని నిప్పులు చెరిగారు. ఇదిలావుండగా.. రాహుల్ ప్రసంగిస్తున్న సమయంలో బీజేపీ ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. అప్పుడు స్పీకర్ ఓంబిర్లా కలగజేసుకొని అభ్యంతరం తెలిపారు. ఒకరు ప్రసంగిస్తున్నప్పుడు ఇలా అడ్డుతగలడం సబబు కాదని.. సభా మర్యాదలను పాటించాలని కోరారు. ఈ క్రమంలో దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన అంశమైన 'అగ్నిపథ్' పథకాన్ని రాహుల్ గాంధీ తప్పుదోవ పట్టిస్తున్నారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇదే అంశంపై పార్లమెంటులో ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నాట్టు తెలిపారు. మరోవైపు బ్జడెట్‌పైనా విపక్ష నేత అపోహలు వ్యాప్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, దీనిపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వివరణ ఇస్తారని అన్నారు. 'దేశ సరిహద్దు రక్షణలో జవాన్లు నిమగ్నమై ఉంటారు.

జాతీయ భద్రతకు సంబంధించి సున్నితమైన అంశమిది. అగ్నివీర్ సమస్యపై దేశాన్ని తప్పుదోవపట్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్పీకర్ అవకాశం ఇచ్చినప్పుడు ఓ ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నా' అని తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన అగ్నివీర్‌లకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం అంశాన్ని రాహుల్ గాంధీ మరోసారి లేవనెత్తారు. అమరులైన అగ్నివీరుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని రక్షణశాఖ మంత్రి చెప్పారని గుర్తుచేశారు. అయితే, ప్రభుత్వం పరిహారం ఇవ్వడం లేదని, అది కేవలం ఇన్సూరెన్స్ మాత్రమేనని స్పష్టం చేశారు.

ఢిల్లీ ఐఎఎస్ కోచింగ్ సెంటర్ ప్రమాదం

సుప్రీంలో పిటిషన్ వేసిన విద్యార్థులు

ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం

న్యూఢిల్లీ,జూలై 29(నమస్తే ఉదయం):

ఢిల్లీ రాజేంద్రనగర్ యూపీఎస్సీ అభ్యర్థుల మృతి కేసు సుప్రీంకోర్టుకు చేరింది. యూపీఎస్సీ అభ్యర్థి అవినాశ్ దూబే సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. ప్రాథమిక హక్కులను కాపాడాలని అభ్యర్థిస్తూ సీజేఐకి దరఖాస్తు చేశారు. మున్సిపాలిటీ ఉదాసీనత కారణంగా ఓల్డ్ రాజేంద్రనగర్, ముఖర్జీనగర్ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోతుందని వెల్లడించారు. ఈ పరిస్థితి ముగ్గురు అభ్యర్థుల మరణానికి కారణమైందని ఆవేదన చెందారు. వర్షం పడితే మోకాళ్ల లోతు నీటిలో నడవాల్సి వస్తోందని వెల్లడించారు. విద్యార్థుల ప్రాణాలకు భద్రత లేదని రాజేంద్రనగర్ ఘటన రుజువు చేసిందని యూపీఎస్సీ అభ్యర్థి అవినాశ్ దూబే ఆవేదన వ్యక్తం చేశారు. గత శనివారం ఢిల్లీలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్ మునిగిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు యూపీఎస్సీ అభ్యర్థులు మృత్యువాతపడ్డారు. శనివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో.. కోచింగ్ సెంటర్‌లోకి వరద నీరు పోటెత్తింది. ఆ సమయంలో కొందరు విద్యార్థులు ఆ కోచింగ్ సెంటర్‌లోని బేస్‌మెంట్‌లో ఉన్న లైబ్రరీలో చదువుకుంటున్నారు. వారంతా చదువులో నిమగ్నమై ఉండగా వరద నీరు చుట్టుముట్టింది. అక్కడ ఉన్నవారిలో కొంతమంది తప్పించుకోగా.. బీహార్‌కు చెందిన తానియా సోని (25), ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రేయ యాదవ్ (25), కేరళకు చెందిన నెవిన్ డాల్విన్ (28) మృతి చెందారు. విషయం తెలియగానే ఢిల్లీ పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడికి చేరుకుని.. వరదలో చిక్కుకున్న విద్యార్థులను బయటికి తీసే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. ప్రమాదం నేపథ్యంలో కోచింగ్ సెంటర్ యజమాని అభిషేక్ గుప్తా, సెంటర్ కో-ఆర్డినేటర్ దేశ్‌పాల్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. భారత న్యాయ సంహిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. అయితే రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా అక్కడ లైబ్రరీ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఐదుగురు నీటిని తోడిపోసే యంత్రాలతో హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. కానీ, లోపలి నుంచి నీరు తోడి బయటకు పోద్దామంటే.. అప్పటికే వాననీటితో రోడ్డు నిండిపోయింది. దీంతో ఆ నీరు పోయేదాకా వేచి ఉండి, ఆ తర్వాత బేస్‌మెంట్‌లోంచి నీటిని బయటకు పంప్ చేశామని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ఢిల్లీ ఘటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌ను వరద నీరు ముంచెత్తిన ఘటనలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వ్యవస్థల వైఫల్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆయన ఆరోపించారు. మరోవైపు ముగ్గురు సివిల్స్ అభ్యర్థుల మృతిపట్ల ఢిల్లీలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. కాగా... రావూస్ కోచింగ్ సెంటర్ నిర్లక్ష్యం కారణంగా ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో అప్రమత్తమైన అధికారులు పాత రాజేంద్రనగర్ వద్ద కోచింగ్ సెంటర్లను ఆదివారం పరిశీలించారు. సరైన భద్రతా ప్రమాణాలు పాటించని 13 కోచింగ్ సెంటర్లకు అధికారులు సీల్ వేశారు.

వాణిజ్య పన్నుల స్కామ్ సీఐడీ చేతికి..

(మొదటిపేజీ తరువాత)

పాటు ఇతర రాష్ట్రాల్లోని సంస్థల భాగస్వామ్యం ఉండడం, ఏకంగా రూ.1400 కోట్ల కుంభకోణం కావడంతో.. సీఐడీకి అప్పగించింది. ప్రాథమిక విచారణ మేరకు ఈ కేసులో మాజీ ప్రధాన కార్యదర్శి(సీఎస్) పాత్ర ఉన్నట్లు తేలడంతో.. సీఐడీ దర్యాప్తు పూర్తయితే.. ఆయన చుట్టూ ఉచ్చు బిగుసుకోవడం ఖాయమని తెలుస్తోంది. కుంభకోణం మొత్తం సోమేశ్‌కుమార్ కనుసన్నల్లోనే నడిచినట్లు ప్రభుత్వం భావిస్తోంది. ఆడిట్‌లోనే తేలిన స్కామ్ వస్తువులను భౌతికంగా సరఫరా చేయకపోయినా.. బోగస్ ఇన్వాయిసలను సృష్టించి, పెద్ద ఎత్తున ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్(ఐటీసీ)ను క్లెయిమ్ చేసినట్లు వాణిజ్య పన్నుల శాఖ గత ఏడాది చివర్లో నిర్వహించిన ఆడిట్‌లో గుర్తించింది.

ఆ తర్వాత అంతర్గత విచారణ జరిపి, స్కామ్ నిజమేనని నిర్ధారించుకున్నాక.. వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ రవి కానూరి సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు సోమేశ్‌కుమార్‌తో సహా వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ ఎస్వీ కాశీవిశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరామ్ ప్రసాద్, ఐఐటీ-హైదరాబాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్‌బాబు, ప్లియాంటో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌పై సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ(ఐజీఎస్టీ)కి సంబంధించి రూ.1400 కోట్ల మేర ఐటీసీని క్లెయిమ్ చేసినట్లు, దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లినట్లు సీసీఎస్ పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. అయితే.. ఇది వందల కోట్ల వ్యవహారం కాదని, మొత్తం స్కామ్ రూ.వేల కోట్లలో ఉంటుందని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చింది. అందుకే సమగ్ర దర్యాప్తు కోసం సీఐడీకి అప్పగించింది.

ఐఐటీ-హైదరాబాద్ పాత్ర ఏంటి?

జీఎస్టీలో అక్రమాలను గుర్తించడానికి రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ సాంకేతిక సహకారం కోసం ఐఐటీ-హైదరాబాద్‌ను సర్వీసు ప్రొవైడర్‌గా నియమించుకుంది. రిటర్నుల దాఖలు, పన్ను చెల్లింపులను పరిశీలించడానికి ఈ సర్వీసు ప్రొవైడర్ 'స్ట్రూక్టినీ మాడ్యూల్స్'ను అభివృద్ధి చేసింది. కానీ.. ఇక్కడి డీలర్లు 'జీఎస్టీఆర్-3బి' రిటర్నులను దాఖలు చేయకపోయినా.. ఈ స్ట్రూక్టినీ మాడ్యూల్ గుర్తించలేకపోయింది. వాణిజ్య పన్నుల శాఖ 2023 డిసెంబరు 26న ఐఐటీ-హైదరాబాద్ ప్రాంగణంలో నిర్వహించిన దర్యాప్తులో ఇది నిజమని తేలింది. ఐజీఎస్టీ రిటర్నుల ఫైలింగ్‌ను గుర్తించకుండా ఉండడానికి సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసినట్లు ఆ అధికారి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దాంతో పాటు ఐఐటీ-హైదరాబాద్‌లోని ప్లియాంటో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ వాణిజ్య పన్నుల శాఖ స్ట్రూక్టినీ వ్యవహారాలను చూస్తుందని వెల్లడించారు. ఈ నివేదిక ఆధారంగానే.. కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్, ప్లియాంటో సంస్థను వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ టీకే శ్రీదేవి వివరణ కోరారు.

సోమేశ్‌కుమార్ ఆదేశాలతోనే తాము సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయడానికి సూచనలిచ్చామని కాశీవిశ్వేశ్వరరావు, శివరామ ప్రసాద్ అంగీకరించినట్లు సీసీఎస్ పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ ఇద్దరు అధికారులతో పాటు సోమేశ్‌కుమార్ 'స్పెషల్ ఇనిషియేటివ్స్' పేరిట ఒక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసుకుని, తరచూ సమాచారాన్ని ఒకరికొకరు చేరవేసుకునేవారని గుర్తించింది. సోమేశ్ ఇచ్చే సమాచారంతోనే ఆ ఇద్దరు అధికారులు ఐఐటీ-హైదరాబాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్‌బాబుతో మాట్లాడేవారని తేలింది. ఇలా వీరి సూచనల మేరకు 75 సంస్థలకు సంబంధించిన ఐటీ రిటర్నుల సమాచారం తెలియకుండా చేశారని గుర్తించింది. తద్వారా ఐటీసీ క్లెయిమ్‌లకు వీలు కల్పించారని, ఇందులో రూ.1400 కోట్ల వరకు ఐటీసీ సొమ్మును అడ్డదారుల్లో క్లెయిమ్ చేసుకున్నారని గుర్తించారు. ఒక్క తెలంగాణ బేవరెజెస్ కార్పొరేషన్‌కు సంబంధించినదే రూ.1000 కోట్ల వరకు ఐటీసీని క్లెయిమ్ చేసినట్లు గుర్తించారు.

మరో 11 సంస్థలకు సంబంధించి రూ.400 కోట్ల ఐటీసీ సొమ్మును క్లెయిమ్ చేసినట్లు తేలింది. సీఐడీతో మరింత లోతుగా దర్యాప్తు చేయిస్తే.. ఈ కుంభకోణంలో మరిన్ని మోసాలు బయట పడతాయని ప్రభుత్వం నిర్ణయించి, ఆ మేరకు ఆదేశాలిచ్చింది.

రెండో విడత రుణమాఫీ నిధుల జమ నేడే

(మొదటిపేజీ తరువాత)

ఇందుకోసం ప్రభుత్వానికి ఏడు వేల కోట్లు అవసరం. గతంలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం12 లక్షల మందికి ఆరు వేల కోట్లు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. సుమారు పదకొండున్నర లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. నిధులు విడుదల కావడంతో రాష్ట్రవ్యాప్తంగా లబ్దిదారులు రైతువేదికల వద్ద సంబురాలు చేసుకున్నారు. రైతు రుణమాఫీకి రూ. 31 వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. రుణమాఫీ నిధులను వేరే అప్పులకు జమ చేయవద్దని ఇప్పటికే బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకంపై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2 లక్షల రుణమాఫీ పథకం వర్తిస్తుందని చెప్పారు. కేవలం కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకుంటామని, రేషన్ కార్డులు లేనంత మాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వబోమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. బ్యాంకుల్లో రుణమాఫీ నగదు జమ చేయడంతో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లబ్దిదారులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికంగా రుణమాఫీ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. సెంబరు 12, 2023 నాటికి రైతుకు ఉన్న రుణం, లేక రెండు లక్షల వరకు ఏది తక్కువైతే దాన్ని పొందేందుకు రైతులు అర్హులు. అలాగే రెండు లక్షల మించిన రుణం ఉన్న రైతులు ఆపైన ఉన్న రుణాన్ని మొదట చెల్లించాల్సి ఉంటుందనే నిబంధన ఉండగా, ఆ తరువాతనే రుణమాఫీ పొందే వెసులుబాటు కల్పించింది.

విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంలో కుంభకోణం

(మొదటిపేజీ తరువాత)

అక్రమాలను వెల్లడిస్తూ సిఎం రేవంత్ ఘాటు విమర్శలు చేశారు. అలాగే విద్యుత్ కమిషన్ విసయంలో ఛైర్మన్‌ను మార్చాలని సుప్రీం సూచించిందే తప్ప.. విచారణను ఆపమనలేదని అన్నారు. విచారణ ఆపాలని కోర్టుకు వెళ్లిన కెసిఆర్..ఎందుకు విచారణను అడ్డుకుంటున్నట్లోచెప్పాలన్నారు. ప్రశ్నోత్తారాలపై చర్చను సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రద్దు చేశారు. ఆర్థిక నిర్వహణ , ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ డిమాండ్స్‌పై చర్చ చేపసట్టారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ ఒప్పందాల విషయంలో సత్యహరిశ్చంద్రుడి తరువాత కేసీఆరే అన్నట్లు వాళ్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఛత్తీస్ ఘడ్, యాదాద్రి, భద్రాద్రి ఒప్పందాలపై వారే విచారణకు అడిగారని, వాళ్ల కోరిక మేరకే విచారణకు కమిషన్ నియమించామన్నారు.. కమిషన్ వద్దకు వచ్చి వివరాలు ఇవ్వాలని కోరితే కమిషన్‌పైనే ఆరోపణలు చేశారని విమర్శించారు. విచారణ కమిషన్ ముందు వాదన వినిపించకుండా కమిషన్ రద్దుచేయాలని కోర్టుకు వెళ్లారని, విచారణ కొనసాగించాల్సిందేనని సుప్రీంకోర్టు చెప్పిందని, అయితే కొత్త కమిషన్ చైర్మన్‌ను నియమించాలని న్యాయస్థానం చెప్పిందని సీఎంరేవంత్ రెడ్డి తెలిపారు. విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్‌ను సోమవారం సాయంత్రంలోగా నియమిస్తామన్నారు. తెలంగాణకు వాళ్లే ఏదో కొత్త వెలుగులు తెచ్చినట్లు మాట్లాడుతున్నారని.. వైఎస్ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోనే హైదరాబాద్ నగరానికి నిరంతర విద్యుత్ సరఫరా జరిగిందని, ఏ ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఆ ఆస్తులు సంబంధిత ఆస్తులు ఆ రాష్ట్రానికే చెందుతాయని చట్టం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. కానీ ఉత్పత్తి ప్రాతిపదికన కాకుండా, వినియోగ ప్రాతిపదికన విభజన జరగాలని ఆనాడు జైపాల్ రెడ్డి కేంద్రాన్ని ఒప్పించారన్నారు. రాజ్యాంగంలో లేని ప్రత్యేక మినహాయింపు తెలంగాణకు ఇప్పించారని, 53.46 శాతం తెలంగాణకు, 46.54 శాతం ఏపీకి విద్యుత్ పంపిణీ చేసేలా జైపాల్ రెడ్డి తీవ్రంగా కృషి చేశారని, తెలంగాణ రాష్ట్రాన్ని చీకట్లు కమ్మకుండా చేశారని కొనియాడారు. నాడు కేసీఆర్ ఎలా సభను తప్పుదోవ పట్టించారో 2015 రికార్డులు తీయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు తాను సభలో మాట్లాడితే సభ నుంచి మార్షల్స్‌తో బయటకు పంపించారన్నారు. సోలార్ ప్రాజెక్ట్ గురించి గొప్పగా చెబుతున్నారు. అవి ప్రైవేటు కంపెనీలు ఉత్పత్తి చేస్తున్నాయని, వాళ్ల పాలనలో సోలార్ పవర్ కేవలం ఒక మెగావాట్ మాత్రమేనని అన్నారు. పవర్ ప్లాంట్స్‌కు సంబంధించి ఎలక్ట్రో మెకానికల్ వర్క్, సివిల్ వర్క్ కాంట్రాక్టు విషయంలో వాళ్ల తెలివి ప్రదర్శించారని, గంపగుత్తగా బీహెచ్ఈఎల్‌కు కాంట్రాక్టు అప్పగించారన్నారు. బీహెచ్ఈఎల్ నుంచి సివిల్ వర్క్స్ మొత్తం వాళ్ల బినామీలు, బంధువులు, అనుయాయులకు ఇచ్చారని ఆరోపించారు. అందులో వేలకోట్ల అవినీతి జరిగిందని సీఎం విమర్శించారు. విచారణలో అంతా బయటపడుతుందనే ప్రజలను తప్పుదారి పట్టించాలని చూస్తున్నారన్నారు.

400 మెగావాట్ల విద్యుత్ ప్లాంటుకు టెండర్ వేస్తే సూపర్ క్రిటికల్ టెండర్ పిలిస్తే కొరియన్, బీహెచ్ఈఎల్, మరో కంపెనీ పాల్గొన్నాయని.. అక్కడ 18 శాతం లెస్‌కు బీహెచ్ఈఎల్ పనులు దక్కించుకుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడ కూడా 18 శాతం లెస్‌కు పనులు చేసే అవకాశం ఉన్నా.. ప్రాజెక్టును నామినేషన్‌పై బీహెచ్ఈఎల్‌కు అప్పగించారన్నారు. అందులో దాదాపు రూ. 8 వేల కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు విషయంలో సబ్ క్రిటికల్ టెక్నాలజీతో గుజరాత్‌లోని ఇండియా బుల్స్ కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారని, సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించాలని చట్టంలో ఉన్నా ఉల్లంఘించారని విమర్శించారు. ఇండియా బుల్స్ నుంచి రూ. వెయ్యి కోట్లు మెక్కి కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించారని, భద్రాద్రి పవర్ ప్రాజెక్ట్ కట్టాల్సిన చోట కట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. వాళ్ల నిర్వాకంతో 16 మంది అధికారులు విచారణ ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రెండేళ్లలో పూర్తి కావాల్సిన పనులు ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న పరిస్థితి నెలకొందని, వారి కోరిక మేరకే విచారణ కమిషన్ ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దొరికి పోయామని అర్థమైంది కాబట్టే కమిషన్‌పై ఆరోపణలు చేశారన్నారు. కావాలన్నది వాళ్లేనని.. సెగ తగలగానే వద్దన్నది వాళ్లేనని పేర్కొన్నారు. తిన్నింటి వాసాలు లేక్కబెట్టే లక్షణాలు తమకు లేవని.. మా వాదన ఏంటో కమిషన్ ముందు చెప్పాలన్నారు. ఈరోజు సాయంత్రానికల్లా విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్‌ను నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. విద్యుత్ అంశంలో న్యాయ విచారణ కోరిందే భారాస సభ్యులు అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 'జగదీశ్‌రెడ్డి ఆవేదన చూస్తుంటే చర్లపల్లి జైలులో ఉన్నట్లు మాట్లాడుతున్నారు. ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు, యాదాద్రి పవర్ఎ÷-లాంట్‌పై న్యాయ విచారణ జరుగుతోంది. విచారణ కమిషన్ ముందు వాదనలు వినిపిస్తే భారాస సభ్యుల నిజాయతీ బయటకు వస్తుంది. న్యాయ విచారణ కోరింది వాళ్లే.. వద్దంటున్నది వాళ్లే. విద్యుత్ కమిషన్ ఎదుట కేసీఆర్ ఎందుకు హాజరు కాలేదని అన్నారు.

డిజిటల్ కరెన్సీ పైలట్ టెస్టింగ్

(మొదటిపేజీ తరువాత)

డిజిటల్ కరెన్సీ పైలట్ టెస్టింగ్‌తో డిజిటల్ కరెన్సీ రంగంలో ముందంజలో ఉంది. ఈ నేపథ్యంలో 2026 నాటికి స్థూల దేశీయోత్పత్తిలో భారత్ డిజిటల్ ఎకానమీ 20 శాతానికి చేరుతుందని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ సోమవారం తెలిపారు. ప్రస్తుతం ఇది జీడీపీలో 10 శాతంగా ఉందన్నారు. 2023-24కి సంబంధించిన రిపోర్ట్ ఆన్ మనీ అండ్ ఫైనాన్స్ పరిచయంలో, ఆర్థిక రంగంలో డిజిటలైజేషన్ తదుపరి తరం బ్యాంకింగ్‌కు మార్గం సుగమం చేస్తుందని గవర్నర్ ఉద్ఘాటించారు. ఈ నేపథ్యంలో డిజిటల్ విప్లవంలో భారత్ ముందంజలో ఉందని నివేదిక తెలిపింది. డిజిటల్ చెల్లింపులను వేగవంతం చేయడం ద్వారా దేశం ఆర్థిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మాత్రమే కాకుండా బయోమెట్రిక్ గుర్తింపు, యూన్గి÷డ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్, మొబైల్ కనెక్టివిటీ, డిజిటల్ లాకర్స్, డేటా షేరింగ్ రంగాల్లో దీని ప్రాముఖ్యత పెరిగిందని రిపోర్ట్ చెప్పింది. 2023లో భారతదేశంలో ఇంటర్నెట్ వ్యాప్తి 55 శాతంగా ఉంది. అయితే ఇటీవలి మూడేళ్లలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 199 మిలియన్లు పెరిగింది. భారతదేశంలో ఒక గిగాబైట్ (ఉ) డేటా ధర ప్రపంచంలోనే అతి తక్కువగా సగటున జీబీకి రూ.13.32గా ఉందని తెలిపింది. దీంతోపాటు ఓపెన్ క్రెడిట్ ఎనేబుల్‌మెంట్ నెట్‌వర్క్, డిజిటల్ కామర్స్ కోసం ఓపెన్ నెట్‌వర్క్ సౌకర్యవంత మైన రుణాల కోసం పబ్లిక్ టెక్నాలజీ ఎ÷-లాట్‌ఫారమ్ వంటి కార్యక్రమాలతో డిజిటల్ లెండింగ్ ఎకోసిస్టమ్ బలోపేతం అవుతోంది రిపోర్ట్ తెలిపింది. ఫైనాన్షియల్ టెక్నాలజీ కంపెనీలు బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ÷నాన్షియల్ కంపెనీలతో (ఔఈఅ) లోన్ సర్వీస్ ప్రొవైడర్లుగా సహకరిస్తున్నాయని నివేదిక వెల్లడించింది. ఆ క్రమంలో డిజిటల్ రుణాలను సులభతరం చేయడానికి ప్లాట్‌ఫారమ్‌లను కూడా నిర్వహిస్తున్నారని స్పష్టం చేసింది. ఈ క్రమంలో అందుబాటు ధరల్లో ఆర్థిక సేవలను పొందేందుకు టెక్నాలజీ మరింత మెరుగు పడుతుందని గవర్నర్ అన్నారు. ఈ ఆవిష్కరణలన్నీ ÷నాన్షియల్ మార్కెట్లను మరింత సమర్థవంతంగా, సమీకృతం చేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఖీఐ తన 90 ఏళ్ల ప్రయాణం గురించి ప్రజలకు తెలియజేయడానికి ఐదు ఎపిసోడ్‌ల వెబ్ సిరీస్‌ను ప్రారంభించాలని యోచిస్తున్నట్లు చెప్పారు. ఈ వెబ్ సిరీస్ దాదాపు మూడు గంటల పాటు ఉంటుంది. ఒక్కో ఎపిసోడ్ 25-30 నిమిషాలు ఉండనుంది. 1935లో ఏర్పాటైన ఆర్‌బీఐ ఈ ఏడాది ఏప్రిల్‌లో 90 ఏళ్లు పూర్తి చేసుకుంది. వీటిని జాతీయ టీవీ ఛానెల్‌లు ప్రసారం చేసే అవకాశముంది.

ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా

అబద్ధాల ప్రకటనలు

(మొదటిపేజీ తరువాత)

తప్పుడు పత్రంతో సీఎం సభను తప్పుదోవ పట్టించారని అన్నారు. తనకు కావాల్సిన వాక్యం చదివి మిగతా పదాలు వదిలేశారని అన్నారు. ఉదయ్ స్కీం ఒప్పందం చదివి వ్యవసాయ మీటర్లకు ఒప్పుకున్నట్టు భ్రమింపజేశారని ఏకిపారేశారు. పోతిరెడ్డిపాడుపై దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాఘుశేఖర్‌రెడ్డి హయాంలో తాము పదవుల కోసం పెదవులు మూసుకున్నామని రేవంత్ తమపై ఆరోపణలు చేశారని దుయ్యబట్టారు. పోతిరెడ్డిపాడుపై జీఓ రాకముందే తాము వైఎస్ కేబినెట్ నుంచి వైదొలిగామని స్పష్టం చేశారు. పదవుల కోసం పెదవులు మూసుకున్నది రేవంత్ రెడ్డి అనే విమర్శించారు. తానేదో తెలంగాణ ఛాంపియన్ అయినట్టు రేవంత్ మాట్లాడుతుంటే అందరూ నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రకటన వెనక్కి పోతే తాము రాజీనామా చేశామని ఉద్ఘాటించారు. సీఎం రేవంత్ రెడ్డి కనీసం డూప్లికేట్ రాజీనామా కూడా చేయలేదని ఆక్షేపించారు. రేవంత్ లాంటి వారు రాజీనామా చేయలేదనే ఆనాడు బలిదానాలు జరిగాయని చెప్పారు. ఆనాటి అమరుల లేఖలు చూస్తే బలిదానాలకు కారణం ఎవరో తెలుస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్ తెలంగాణ కోసం పని చేయలేదని విమర్శలు చేశారు.ఎల్ఆర్ఎస్ గురించి రేవంత

గగన్ పహాడ్ బస్తీలో తొట్టెల ఊరేగింపు..

పోతురాజుల ఆట...పోటెత్తిన జనం

అమ్మవారిని దర్శించుకున్న డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.ధనుంజయ

రాజేంద్రనగర్,జులై 29(నమస్తే ఉదయం):
శివశక్తుల పూనకాలు..పోతురాజుల విన్యాసాలు.. జానపద గీతాలు..యువకుల నృత్యాలు..తొట్టెల, ఫలహార బండ్లు ఊరేగింపులు మైలార్ దేవులపల్లి డివిజన్ పరిధిలో ఆషాడ మాస బోనాల సంబరాలు అంబరాన్ని అంటాయి.
సోమవారం డివిజన్ పరిధిలోని గగన్ పహాడ్ బస్తీలోఫలహార బండ్లు,తొట్టెల,అమ్మవారి శకటాలతో పాటు పోతురాజుల విన్యాసాలు,డప్పువాయిద్యాల మధ్య భారీ ఊరేగింపుతో వచ్చి గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించారు.గగన్ పహాడ్ పురవీధుల్లో తొట్టెల ఊరేగింపులు కొనసాగింది.మైలార్ దేవులపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.ధనుంజయ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు అనంతరం తొట్టెల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ తొట్టెల ఊరేగింపులో నాయకులు జై శివ,జై శ్రీనివాస్, టి.రాజ్ కుమార్, ఎం.శేఖర్, టి.శ్రీశైలం, రాజు, బి.రవి, ఎం.శ్రీనివాస్, లల్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసిన ఎమ్మెల్యే

రాజేంద్రనగర్,జులై 29(నమస్తే ఉదయం):
తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆయన నివాసంతో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ కుమార్ కు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి,అభినందనలు తెలియజేశారు. అనంతరం రాజేంద్రనగర్ నియోజక

స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

వర్గంలోని వివిధ అంశాలపై స్పీకర్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు.రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు,నియోజకవర్గ అభివృద్ధి పనులపై చర్చించారు.అభివృద్ధి పనులకు నిధులు మంజూరుకు తమ వంతు కృషి చేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కోరారు.
సానుకూలంగా స్పందించిన స్పీకర్ అభివృద్ధి పనులకు అన్ని విధాలుగా తమ వంతు సహకరిస్తానని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...అధిష్టాన ఆదేశానుసారం ప్రజాసేవకు అంకితమై, నిస్వార్థంగా ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం పాటుపడతానని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ....

అనీష్ రెడ్డి ఆధ్వర్యంలో

ఘనంగా కట్టమైసమ్మ తల్లి ఫలహారం బండి ఊరేగింపు..

కూకట్‌పల్లి, జూలై 29 (నమస్తే ఉదయం):
తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల మహోత్సవం శ్రీ సాయి క్రికెట్ క్లబ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాయినగర్, బాలానగర్ లో ఘనంగా ప్రారంభమైంది. ఆషాడ మాసం చివరి వారంలో శ్రీ కట్ట మైసమ్మకు బోనాలు

దాసరి కుటుంబ సభ్యులకు, భక్తులు అమ్మవారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా దాసరి అనీష్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఫలహారం బండి ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం ధూప, దీప నైవేద్యముల మధ్య అమ్మవారికి బొట్టు, బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.
అనంతరం డప్పు చప్పుళ్లు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు సూపర్లను ఆకట్టుకున్నాయి. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాసరి వెంకటసేన రెడ్డి, చంద్రప్రకాష్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, భరత్ రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, అఖిల్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, దాండు సాయి కిరణ్ మిత్రబృందం పాల్గొన్నారు.

నాసిరకం రోడ్లు..

చిన్నపాటి వర్షానికే కోతలు

నాసిరకం రోడ్డు మరమ్మత్తులపై ఆగ్రహం..

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్

రాజేంద్రనగర్,జూలై 29(నమస్తే ఉదయం):
బోనాలకు వేసిన నాసిరకం రోడ్ల మరమతులపై బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.బోనాల సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో పలు బస్తీలలో వేసిన రోడ్లు నాసిరకంగా నిర్మించడంతో ఇటీవల కురుస్తున్న చిన్నపాటి వర్షాలకే పూర్తిగా పాడైపోయాయి.
సోమవారం రోడ్ల పరిస్థితులపై బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ సర్కిల్ అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...బోనాల పండుగ కంటే ముందు పలుమార్లు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్‌ను కలిసి ఆలయాల వద్ద రోడ్డు బాగు చేయాలని కోరిన ఫలితం లేకపోయిందని ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు మరమ్మతులను ఓ కాంట్రాక్టర్‌కి అప్పగించడంతో ఆయన ఇష్టారాజ్యంగా పని చేశారని ఆరోపించారు.నాసిరకం రోడ్ల మరమ్మతులతో ఆదివారం జరిగిన బోనాల వేడుకల్లో బోనాలు ఎత్తుకుని వచ్చిన మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వీధి దీపాలను కూడా పట్టించుకోకపోవడంతో కాలనీలు పూర్తిగా అంధకారంగా

మారాయని ఆయన ధ్వజమెత్తారు. రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తా ఎన్ఐఆర్డీ ఆర్చ్ వద్ద పెద్ద గుంతలు పడడంతో వాహనదారులు స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జిహెచ్ఎంసి ఉన్నతా ధికారులు ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో ముదిరాజ్ అభివృద్ధి సంక్షేమానికి అధిక నిధులు రాబడేతా...

రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

రాష్ట్ర ముదిరాజ్ ఐక్యత సమావేశంలో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, కాంగ్రెస్ నాయకులు నీలం మధు

మొయినాబాద్ జూలై 29 (నమస్తే ఉదయం):
తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ కులాల వారు ఐక్యమత్యంగా కలిసి అభివృద్ధి చేసుకుందామని ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అధిక నిధులు రాబట్టేందుకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం హిమాయత్నగర్లోని పి.వి. కనెక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ ఐక్యత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వరముదిరాజ్తో పాటు మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరిముదిరాజ్, మెదక్ కంటెస్టెడ్ ఎంపి నీలం మధులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మొదటిసారిగా కులానికి సేవ చేసే భాగ్యం అందించారన్నారు. ఈ అదృష్టం తనకు వరించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన ఈ చైర్మన్ పదవిని కుల. సంఘాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. జాతి కోసం కలిసి పని చేయాలని ఆయన పేర్కొన్నారు. జాతికి పని చేస్తేనే రుణం తీర్చుకున్న వారము అవుతామని సూచించారు. ముఖ్యంగా ముదిరాజ్ సభ్యులలో ఉన్న కుటుంబ సభ్యులందరు తమ పిల్లలను ఉన్నత చదువుల వరకు తీసుకువెళ్లడం లేదని ఇందుకు వెనుకబడిపోతున్నామన్నారు.
ఏదిఏమైనా తల్లిదండ్రులు ఎంత కష్టం చదివించాలని పిల్లలను ఉన్నత స్థాయికి ఐఏఎస్, ఐపిఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లుగా చేసినప్పుడే ముదిరాజ్ జాతిలో గౌరవాన్ని నింపు కోగలుగుతా మన్నారు. ప్రభుత్వం ద్వారా పెద్ద ఎత్తున నిధులు రాబట్టడానికి చైర్మన్‌గా కృషి చేస్తానని పేర్కొన్నారు. అదే విధంగా ముదిరాజ్ సంఘానికి నార్సింగి ప్రాంతంలో ఐదు ఏకరాలు అప్పట్లో ప్రభుత్వం ద్వారా ఐదు ఏకరాలు ఇవ్వడం జరిగిందని ఆ

సమావేశంలో మాట్లాడుతున్న ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్

స్థలాన్ని అభివృద్ధి చేసేందుకు త్వరలో కృషి చేస్తా మన్నారు. అందరం ఐక్యమత్యంగా కలిసి అభివృద్ధి చేసుకుందా మన్నారు. 60 ఏళ్ల నుంచి జరగని ముదిరాజ్ సంఘాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కృషి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరిముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు నీలం మధులు మాట్లాడుతూ... రాష్ట్రంలో ముదిరాజ్ జనాభా 50 లక్షల మంది ఉన్నారని అన్నారు.
ముదిరాజ్ కులాలను బీసి డి గ్రూప్ నుంచి ఏ గ్రూప్కు మార్చేందుకు ప్రభుత్వం ద్వారా సాధించుకునేందుకు ఐక్య మత్యంగా పోరాడుదామన్నారు. మెదక్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ డిక్లరేషన్ లో ముదిరాజ్ సభ్యుల సమస్యలు పరిష్కరించడంలో బీసీ డి గ్రూప్ నుంచి ఏ గ్రూప్కు మార్చేందుకు అప్పట్లో వాగ్దానం ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం కేవలం వాడుకుందని ఈ ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం అభినందనీయమన్నారు.
రాష్ట్రంలో మెదక్, మహబూబ్నగర్ జిల్లాల్లో అత్మతధికంగా ముదిరాజ్ కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ద్వారా ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీకి 50 కోట్ల నిధులు ముఖ్యమంత్రి కేటాయించారన్నారు. కానీ అవి సరిపోవదని కనీసం వెయ్యి కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరనున్నట్లు తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు 15 మంది ఎమ్మెల్యేలను గెలిపించు కునేందుకు అందరం కృషి చేద్దామని తెలిపారు. ఐక్యతతోనే దేనినైనా సాధించగలమని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ముదిరాజ్ ఐక్యత సమావేశం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సురేష్ ముదిరాజ్, వైద్య నిపుణులు డాక్టర్ ప్రతిభ లక్ష్మి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జగన్మోహన్ ముదిరాజ్, షాద్నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి అందెబాబాయ్య, జిల్లా అధ్యక్షులు గుడాల మల్లేష్, జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ నారాయణపురం మహేందర ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, మత్స్య సహకార సంఘం జిల్లా నాయకులు మంచిరేవుల శ్రీరాములు, గరుగు రాజు ముదిరాజ్,, మహేందర ముదిరాజ్, జొన్నాడ యాదయ్య ముదిరాజ్, సుల్తాన్పల్లి సిద్ధేశ్వర్, మెరుగు సురేష్, బాలాజీ టెంపుల్ రాంచందర్, రాష్ట్రం లోని వివిధ జిల్లాల నుంచి ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

హైదర్‌గూడలో భూ లక్ష్మమ్మ దేవాలయంలో బోనం సమర్పించిన వనం నరసింహ మాదిగ కుటుంబ సభ్యులు

రాజేంద్రనగర్, జూలై29(నమస్తే ఉదయం):
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు వనం నరసింహ మాదిగ కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం హైదర్ గూడలోని తమ నివాసం ముందు ఉన్న ఇంటి దైవం భూ లక్ష్మమ్మ దేవా లయంలో బోనం సమర్పించారు. అంతేకాకుండా హైదర్‌గూడలోని మరో మూడు చోట్ల అమ్మవారి దేవాలయాలలో కుటుంబ సభ్యులతో కలిసి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

నందనవనం అపార్ట్‌మెంట్ సమీపంలో గల భూ లక్ష్మమ్మ అమ్మ వారికి బోనం సమర్పించిన వనం నర్సింహ కుటుంబ సభ్యులు

నీళ్ల కోసం రైతుల మధ్య ఘర్షణ - పలువురికి గాయాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 29(నమస్తే ఉదయం):
పొలం వద్ద నీళ్ల విషయంలో రైతుల మధ్య జరిగిన ఘర్షణలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగ అయిదుగురికి గాయాలైనట్లు ధరూర్ పోలీసులు తెలిపారు. స్థానికులు, బాధితుల కథనం మేరకు. కేటిదొడ్డి మండలం పాతపాలెం గ్రామానికి చెందిన సాయప్ప, వెంకట్రాములు బావబామర్దలు. సాయప్పకు, వెంకట్రాములకు ధరూర్ మండలం నీళహళ్లి గ్రామ శివారులో గల చెరువు కిందా వ్యవసాయభూమి కలదు. చెరువు నుండి వచ్చు కాలువ నీళ్ల ద్వారా సాగు చేస్తారు. ఈ నేపథ్యంలో సోమవారం వెంకట్రాములు తన పొలంలో కాలువ తీసేందుకు వెళ్లగా సాయప్ప కుటుంబ సభ్యులు వారించారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య మాటమాట పెరిగి దాడులకు దారి తీసింది. ఈ సంఘటనలో కర్ణ, రాజుకు తీవ్ర గాయాలయ్యాయి, వీరిని కర్నూల్ ఆసుపత్రికి తరలించగా గాయాలైన సాయప్ప, నరేష్, నాగేంద్ర, నాగరాజు, నవీన్ లు గద్వాల ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతు

న్నారు. ఇరువుర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ధరూర్ ఎస్ఐ అబ్దుల్ షుకూర్ తెలిపారు. కాగ పాతపాలెం గ్రామానికి చెందిన ఓ రైతు నీళ్లహళ్లి గ్రామ శివారులో ఉన్న తన వ్యవసాయ భూమిని వెంకట్రాములు, సాయప్పకు విక్రయించారు.
వెంట్రాములు కొనగోలు చేసిన వ్యవసాయ పొలంలో ఉన్న బోరు ద్వారా వంతులవారిగా ఇద్దరు వ్యవసాయపొలానికి సాగునీరు వినియోగించుకునే వాళ్లు. కొన్నేళ్లుగా ఇద్దరి మధ్య బోరు నీళ్ల కోసం గొడవలు జరిగినట్లు ఈ నేపథ్యంలో సోమవారం ఇద్దరు కుటుంబ సభ్యుల మధ్య ఘర్షణకు దారితీసినట్లు ధరూర్ పోలీసులు తెలిపారు.

దళితుల సమస్యల పరిష్కారానికి కృషి

కేసీఆర్ హయాంలో దళితులకు పెద్దపీట..

రాష్ట్ర ప్రభుత్వం దళితుల పట్ల చిన్నచూపు..

దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి ఆదుకోవాలి..

మాజీమంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం,జూలై 29(నమస్తే ఉదయం):
దళితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహ సోమవారం ఆమెను కలిసి వివిధ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో దళితులకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి రూ.10లక్షలను ఆర్థిక సాయం చేసినట్లు వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం దళితుల పట్ల చిన్నచూపు చూస్తుందని పేర్కొన్నారు. దళితులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం వారి పట్ల నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటూ ప్రభుత్వంపై సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లెల్ల కృష్ణారెడ్డి,ఊటు యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.



సయ్యద్ ముజమ్మిల్ అహ్మద్‌కు కాంగ్రెస్ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

రాజేంద్రనగర్, జూలై29(నమస్తే ఉదయం):
బీఆర్ఎస్ రాజేంద్రనగర్ డివిజన్ ఉపాధ్యక్షుడు సయ్యద్ ముజమ్మిల్ అహ్మద్ సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముజమ్మిల్ అహ్మద్ వెంట బీఆర్ఎస్ నాయకులు ముజీబ్, సయ్యద్ ఇక్బాల్, సయ్యద్ తఫజుల్, జాఫర్, ఆర్షద్, పాషా, షానవాజ్, కబీర్ ఖాన్, మహ్మద్ యూసుఫ్ , షోయబ్, అబు బాకర్, అబ్దుల్లా, అద్నాన్, అక్తర్, ఖాలేద్ లు ఉన్నారు.

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు

ప్రతీక బోనాలు

- కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్చార్జి బండి రమేష్

కూకట్‌పల్లి, జూలై 29 (నమస్తే ఉదయం):
ఆషాడమాసం బోనాల ఉత్సవాలు సంబరాలు కొనసాగు తున్నాయి. మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ లో సోమవారం బండి రమేష్ ఇతర బస్తి నాయకుల ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహంతో పాటు పలహారం బండిని ఊరేగించారు. ఈ సందర్భంగా పోతురాజుల విన్యాసాలు వివిధ దేవుళ్ళ వేషధారణలు డీజే సౌండ్స్, మిరు మిట్లు గొలిపే విద్యుత్ దీపాలు, డప్పుల మోతలతో అమ్మవారి జయజయ ధ్వనులతో బస్తీలు మోతమోగాయి ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ

ఇంచార్జ్ బండి రమేష్ మరియు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కర్క వేణుగోపాల్ ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి అనంతరం పలహారం బండిని ప్రారంభించారు. మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో, తివారి, లక్ష్మణ్ రాజు ముదిరాజ్, డిజైన్ అధ్యక్షులు రమేష్, మాధురి రాము, వెంకటేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డయల్-100కు స్పందించి యువకుడిని

కాపాడిన కేటిదొడ్డి పోలీసులు

గద్వాల(కేటిదొడ్డి), జూలై 29(నమస్తే ఉదయం):
డయల్-100కు వచ్చిన ఫోన్ కాల్‌కు స్పందించి ఓ యువకుడి ప్రాణాలను కాపాడిన కేటిదొడ్డి పోలీసులను మండల ప్రజలు అభినందించారు. కేటిదొడ్డి ఎస్ఐ శ్రీనివాస్ రావు తెలిపిన వివరాల ప్రకారం కేట్టిదొడ్డి మండలం మల్లాపురం తండాకు చెందిన గంగు నాయక్ కుమారుడు విజయ్ నాయక్ చెడు వ్యసనాలకు అలావాటు కావడంతో ఇంట్లో తల్లిదండ్రులకు తెలిసింది. ఆదివారం రాత్రి ఆ యువకుడిని

సయ్యద్ ముజమ్మిల్ అహ్మద్‌కు కాంగ్రెస్ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

తల్లిదండ్రులు మందలించడంతో కోపంతో తాను ఆత్మహత్య కు చేసుకుంటానని ఇంటి నుంచి వెళ్లిపోయాడు. దీంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు డయల్ 100 నంబర్ కు డయల్ చేశారు. కేటిదొడ్డి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ రంజిత్ కుమార్, హెూంగార్డు శ్రీనివాస్‌లు ఆ యువకుడి కోసం వెతికసాగారు. సోమవారం ఆ యువకుడిని కుచినెర్ల గ్రామ శివారులో ఉన్నట్లు గుర్తించారు. ఆ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు. డయల్ 100 కాల్‌కు స్పందించి ఆ యువకుడిని కాపాడిన కేటిదొడ్డి పోలీసులను అభినందించారు.

లిఫ్ట్ పైన పడటంతో ఓ మహిళా కార్మికురాలు మృతి

శివరాంపల్లి హేన్రి మార్టిన్ ఇనిస్టిట్యూట్‌లో సంఘటన

రాజేంద్రనగర్, జూలై29(నమస్తే ఉదయం):
లిఫ్ట్ మీద పడడంతో ఓ మహిళ అక్కడికక్కడే దుర్మరణం చెందారు . ఈ సంఘటన ఆదివారం సాయంత్రం శివరాంపల్లిలోని హెన్రి మార్టిన్ ఇనిస్టిట్యూట్‌లో జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శివరాంపల్లిలోని హేన్రి మార్టిన్ ఇనిస్టిట్యూట్ అనే క్రైస్తవ ఆధ్యాత్మిక శిక్షణాలయం ఉంది. అందులో వికారాబాద్‌కు చెందిన పద్మమ్మ (35) గత 12 సంవత్సరాలుగా పనులు చేస్తూ శివరాంపల్లి పిల్లర్ నెంబర్ 294 వద్ద నివాసం ఉంటుంది. ఆదివారం హెన్రి మార్టిన్ సంస్థలో పని చేస్తూ లిఫ్ట్ ఎక్కాలని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉండి లిఫ్ట్ బటన్ నొక్కింది. లిఫ్ట్ కిందకు రాలేదు కానీ ఆమె లిఫ్ట్ లోకి కాలు పెట్టగా కింద పడిపోయింది. వెంటనే ఆమె పైకి ఎక్కడానికి ప్రయత్నిస్తుండగా, అప్పటికే లిఫ్ట్ నొక్కి ఉన్నందున పైనుంచి వచ్చిన లిఫ్ట్ పద్మమ్మ పై పడి అక్కడక్కడ మృతి చెందింది. ఆమె భర్త ఆంజనేయులు అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ వెంకటరామిరెడ్డి పర్యవేక్షణలో ఎస్సై వెంకన్న దర్యాప్తు చేస్తున్నారు.

పోతురాజులతో తోకల శ్రీనివాస్ రెడ్డి, తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

గగన్ పహాడ్‌లో జరిగిన తొట్టెల ఊరేగింపు, ఫలహారపు బండి ఊరేగింపులో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, జూలై29(నమస్తే ఉదయం):
రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని గగన్ పహాడ్, బాబుల్ రెడ్డి నగర్ బస్తీలలో బోనాల ఉత్సవాలు, తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొ రేటర్‌ను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. కార్పొరేటర్ తోకల మాట్లాడుతూ, ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలి పారు. అమ్మవారి చల్లని ఆశీస్సులు, దీవెనలతో ప్రజలందరూ జీవి తాంతం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు. రాష్ట్రంలో సుభిక్షంగా వర్షాలు కురిసి ప్రజలందరూ పాడిపంటలతో సుభిక్షంగా, ఆనందంగా ఉండా లని అమ్మవారిని వేడుకున్నట్లు కార్పొరేటర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తలారి చిన్న, శివ కుమార్, రమేష్ రెడ్డి, సెంట్రింగ్ శ్రీను, శేఖర్, శంకర్ సోమ శ్రీను, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు లక్షన్నర లోపు రుణమాఫీ

కాంగ్రెస్ కిసాన్ సెల్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి

కొత్త కోట,జూలై29(నమస్తే ఉదయం):
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరో గ్యారెంటీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని కాంగ్రెస్ కిసాన్ సెల్ వనపర్తి జిల్లా కమిటీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ...
రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే తొలి విడతగా రూ లక్ష వరకు ప్రభుత్వం మాఫీ చేసింది ప్రస్తుతం మంగళవారం రెండో విడత రుణమాఫీకి రైతుల అకౌంట్లో సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఆవరణలో ఉదయం 11 గంటలకు రూ 1.50 వరకు జమ చేయనున్నారు. వనపర్తి కలెక్టర్ కార్యా లయంలో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో ప్రకటన జరుగుతుందని రైతులు పాల్గొనాలని ఆయన కోరారు. ఈనెల 18న మొదటి విడతలో 11.50 లక్షల మంది రైతులకు 6000 వేల 92 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది.

రెండో విడతలు ఆరు లక్షల మంది రైతులు అకౌంట్లో రుణమాఫీ జమ కానున్నవి. మిగతావి ఆగస్టు 15 వరకు 2 లక్షల మాఫీ చేశారన్నారు.

భవాని కాలనీలో ఘనంగా బోనాల ఉత్సవాలు

బండ్లగూడ, జూలై29(నమస్తే ఉదయం):
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భవాని కాలనీ లో ఆషాడ మాస బోనాల ఉత్సవాలు కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మద్దెల శ్రీలత ప్రేమ్ గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ భూపాల్ గౌడ్‌ల పర్యవేక్షణలో బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కనుల పండుగగా నిర్వహించారు. భవాని కాలనీలోని భవాని మాత ఆలయానికి ఉదయం నుంచి సాయంత్రం వరకు తరలివచ్చి కాలనీ మహిళలు అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీలోని మహిళలు డప్పు చప్పుళ్ళ మధ్య అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. సాయంత్రం వేళల్లో నిర్వాహకులు తొట్టెల ఊరేగింపు, అమ్మ వారి చీర వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో భవాని కాలనీ నివాసులు ఎస్సై వినోద్ దంపతులు అమ్మవారి చీర దక్కించుకున్నారు.



అమ్మవారి చీరను వేలంపాటలో దక్కించుకున్న ఎస్ఐ వినోద్ దంపతులను సన్మానిస్తున్న భవాని కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు

సందర్భంగా ఎస్సై వినోదంపతులను కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా సన్మానించారు.

జూరాలపై కొరవడిన భద్రత

ఫోటోల కోసం పాత్ వే పైన పర్యాటకులు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 29(నమస్తే ఉదయం):
జూరాల ప్రాజెక్టు వద్ద అధికారుల పర్యవేక్షణ కరువైంది. కర్ణాటక జలాశయాల నుంచి జూరాలకు వరద ప్రవాహం పెరగడంతో జూరాల గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. సెలవు రోజు కావడంతో జూరాల వద్ద ప్రకృతి అందాలను తిలకించేందుకు సందర్శకులు పోటెత్తారు. నిబంధనల ప్రకారం డ్యామ్ పాత్ వే పైన వెళ్లడానికి ఎవరికి అనుమతులు లేవు. అందుకు విరుద్ధంగా సందర్శకులు డ్యాంపై బాగాన ఉన్న క్రష్ గేట్లు తెరిచే ప్రాంతానికి వెళ్లి వరద ప్రవాహాన్ని తిలకిస్తు పోటోలు దిగుతు ఎంజాయ్ చేస్తున్నారు. అదే విధంగా క్రష్ట్ గేట్ల ముందు ఉన్న పాత్ వే ర్యాంపు పై సందర్శకులు నడుచుకుంటూ వెళ్లి వరద ప్రవాహాన్ని తిలకిస్తూ పోటోల కోసం ఎగబడుతున్నారు. వరద ప్రవాహం ఉధృత్తంగా ఉన్న నేపథ్యంలో ప్రమాదవశాత్తు సందర్శకులు నదిలో పడితే ఎవరు బాధ్యత వహిస్తారని పర్యాటకులు విమర్శిస్తున్నారు. పారే నీళ్ల వద్ద పోటోలు దిగువద్దని అధికారుల హెచ్చరికలు ఎక్కడ కనిపించకోవ డంతో పర్యాటకుల ఇష్టారాజ్యంగా మారింది. అదే విధంగా ప్రాజెక్టును చూడటానికి వచ్చిన పర్యాటకులు తమ వాహనాలను ప్రాజెక్టు మీద నిలిపివేయడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలో పోలీసులను నియమించి ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా చూడాలని వాహనదారులు కోరారు.

Printed and Published MEKALA DAMODAR REDDY on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733